ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 12TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 283 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 12 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 283 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మేడారం జాతరలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు



# నెలాఖరులోగా ఎస్ఎల్‌బీసీ పనులు

### డీబీఎం విధానంలో పునఃప్రారంభం కావాలి:ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 11 (అక్షరం న్యూస్)**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో పనులు ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని అధికారులను నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. నిర్మాణ సంస్థకు వారం రోజుల్లోగా కొంతమేర బిల్లుల చెల్లిస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులపై మంత్రి ఆదివారం సమీక్ష నిర్వహించారు. రెండువైపులా టన్నెల్ బోరింగ్ మెషీన్లు తీసివేసినందున... తక్షణమే డీబీఎం (డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ మోడల్) విధానంలో పనులను పునఃప్రారంభించాలని ఆదేశించారు. అయితే, పెండింగ్ బిల్లులు ఇస్తే తప్ప పనులను ప్రారంభించలేమని నిర్మాణ సంస్థ జేపీ అసోసియేట్స్ ప్రతినిధి తేల్చి చెప్పటంతో వారం రోజుల్లోగా కొంతమొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వెనువెంటనే ఎస్క్రో అకౌంట్ తెరవాలని నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య జాబితాలో చేర్చిందని తెలిపారు. రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేసి, గ్రావిటీతో రైతులకు నీటిని అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. డీబీఎం విధానంలో టన్నెల్ పనులు చేపట్టాలని సూచించారు.



# సర్కారు బడుల్లో డిజిటల్ పాఠాలు

- -టీ-ఫైబర్ సహకారంతో ఇంటర్‌నెట్ కనెక్షన్‌లు
- -రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల అమలు
- -ఈ నెలఖారుకు మరో 108 బడుల్లోనూ
- -వచ్చే విద్యా సంవత్సరం నాటికి 10 వేల బడుల్లో అందుబాటులోకి



# ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్

### వైబ్రంట్ గుజరాత్ సదస్సులో మోదీ

రాజ్‌కోట్:
భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా దూసుకెళ్తోందని, దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ఛ్ఖితీవఅఅతీఖ వీశీఐఱ) అన్నారు. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం అపూర్వమైన నిశ్చయత దశ (బఅజూతీవఎవఐవత్వఐ ఎవత్ఖఱత్ఎ)ను చూస్తోందని పరోక్షంగా బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ఇటీవల రాజకీయ కల్లోలాలను ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. రాజ్‌కోట్‌లో ఆదివారం నాడు జరిగిన వైబ్రంట్ గుజరాత్ రీజినల్ కాన్ఫరెన్స్ ఫర్ కచ్ అండ్ సౌరాష్ట్ర రీజియన్‌లో ప్రధాని మాట్లాడుతూ, 'రిఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అనే విజయ మంత్రమే భారతదేశ వృద్ధిని ప్రతిబింబిస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనతోపాటు ఇండస్ట్రీ-రెడీ వర్క్‌ఫోర్స్ అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు గ్రోత్ ఇంజన్‌లా గుజరాత్ మారిందని, కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలు అవకాశాలకే పరిమితం కాకుండా దేశ ప్రగతికి బలమైన పునాదిగా




## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే సహించం

- -పక్కదారి పట్టిన స్టాంప్ డ్యూటీని అణాపైసాతో సహా వసూలు చేస్తాం
- -ధరణిలో లొసుగులతో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు
- -రాష్ట్రవ్యాప్తంగా ఆడిటింగ్ నిర్వహిస్తాం
- -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



## మా వద్ద వేలాది సూసైడ్ బాంబర్లు

జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ హెచ్చరిక



## హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ



**కొత్త వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారం**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోంది. ఈ నగరం ప్రపంచ ప్రమాణాల ప్రకారం అభివృద్ధి చెందనుంది. ఈ ప్రాజెక్టు సమాచారాన్ని ప్రజలు, పెట్టుబడిదారులు సులభంగా పొందేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రభుత్వం రూపొందిస్తోంది

## 547 కోట్లు కొల్లగొట్టిన మోసగాళ్లు

17 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

మ్యూల్ ఖాతాలతో లావాదేవీలు



# ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే సహించం

**హైదరాబాద్, జనవరి 11 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రుల క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన ఆయన జనగాం తదితర ప్రాంతాల్లో బయటపడిన స్టాంప్ డ్యూటీ సొమ్ము చెల్లింపుల్లో అక్రమాలపై సమీక్షంచారు. గత ఐదేళ్ల లావాదేవీలపై ఆడిట్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీల్లో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3,000 లోపాలు రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన సొమ్మును రికవరీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఆడిటింగ్‌లో భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్ము పక్కదారి పట్టిన విషయాన్ని గుర్తించారని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో ఆడిటింగ్ విధానం లేకపోవడమే అక్రమాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అన్ని లావాదేవీలపై సమగ్ర ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు ప్పాలడినా, ప్రభుత్వానికి రావలసిన ఒక్కపైసా పక్కదారి పట్టినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో ఆడుకున్న వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటి అక్రమాలకు ఇకపై తావు ఉండదన్నారు.

# సర్కారు బడుల్లో డిజిటల్ పాఠాలు

**హైదరాబాద్, జనవరి 11 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విధానం మారుతోంది. కార్పొరేట్ పాఠశాలల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ (టీ-ఫైబర్) ఇంటర్‌నెట్ సహకారంతో మారుమూల గ్రామాల్లోని పాఠశాలలకు ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఇస్తున్నారు. ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో ఉపాధ్యాయులు డిజిటల్ విధానంలో పాఠాలు బోధిస్తున్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల్లోని 608 పాఠశాలల్లో జనవరి నెలాఖరు కల్లా డిజిటల్ తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని విద్యా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోని 500 పాఠశాలల్లో ఇప్పటికే డిజిటల్ తరగతులు ప్రారంభమయ్యాయి. దేవరకొండ, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ పలు పాఠశాలలు కూడా ఇందులో ఉన్నాయి. మిగిలిన పాఠశాలల్లోనూ నెలాఖరు కల్లా డిజిటల్ బోధన ప్రారంభించనున్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి 2.010 బడుల్లో, వచ్చే విద్యా సంవత్సరం నాటికి దాదాపు 10వేల ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామని, స్వయంగా పర్యవేక్షించేందుకే విద్యాశాఖను తన దగ్గర ఉంచుకున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో సీఎం రేవంత్ ఆశించిన మేరకు లక్ష్యాలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) తరహాలోనే తెలంగాణ విద్యా విధానం (టీఈపీ)ను విద్యా శాఖ తీసుకురాబోతోంది.

# మేడారం జాతరలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు

### - మంత్రి రాజనర్సింహ

తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ఆరోగ్య శాఖ భారీ స్థాయిలో వైద్య ఏర్పాట్లు చేస్తోంది. అటవీ ప్రాంతంలో జరిగే ఈ మహా జాతరలో భక్తులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే అన్ని ప్రధాన మార్గాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, భక్తులకు 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పారిశుధ్యం మరియు తాగునీటి కలుషితం వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.

వైద్య సౌకర్యాల విషయానికి వస్తే, మేడారంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల సామర్థ్యంతో ఒక ప్రధాన ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. దీనికి అదనంగా మరో రెండు కీలక ప్రాంతాల్లో మినీ హాస్పిటళ్లను నిర్మించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, మొత్తం 30 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం విశేషం. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వేగంగా తరలించడానికి 35 అంబులెన్సులను నిరంతరం అందుబాటులో ఉంచారు. గిరిజన ప్రాంతం కావడంతో కమ్యూనికేషన్ ఇబ్బందులు ఉన్నా, వైర్లెస్ సెట్ల ద్వారా వైద్య బృందాలు ఒకరికొకరు సమన్వయం చేసుకునేలా ఏర్పాట్లు జరిగాయి.

ఈ భారీ వైద్య ఆపరేషన్ నిర్వహణ కోసం ప్రభుత్వం భారీగా సిబ్బందిని మోహరించింది. మొత్తం 3,199 మంది వైద్య సిబ్బంది ఈ జాతర విధుల్లో పాలుపంచుకోనున్నారు. ఇందులో స్పెషలిస్ట్ డాక్టర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, స్టాఫ్ నర్సులు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది షిఫ్టుల వారీగా పనిచేస్తారు. మందుల నిల్వలు ఎక్కడా తగ్గకుండా ముందస్తుగా బఫర్ స్టాక్‌ను సిద్ధం చేశారు. భక్తులకు ప్రాథమిక చికిత్సతో పాటు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైతే హన్మకొండ లేదా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించేలా గ్రీన్ ఛానెల్ మార్గాలను కూడా పోలీసులు మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో సిద్ధం చేశారు.

# రాష్ట్రానికి మరో మూడు రోజుల పాటు చలి హెచ్చరిక జారీ

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత భారీగా పెరిగింది. ఇటీవల నమోదవుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు ప్రజలను గజగజ వణికిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ఉదయం, రాత్రి వేళల్లో సాధారణ జీవనం ఇబ్బందిగా మారింది.

కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదవగా, రాష్ట్రంలోని మొత్తం 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా కొనసాగుతున్నాయి. ఇది ఈ సీజన్‌లో చలి తీవ్రత ఎంతగా ఉందో తెలియజేస్తోంది.

వాతావరణ శాఖ ప్రకారం తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న చల్లని గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి పెరిగింది. మరో మూడు రోజుల పాటు చలి కొనసాగుతుందని హెచ్చరిక జారీ చేశారు. ఈ సమయంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉండే అవకాశం ఉందని తెలిపారు. వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# సీఎం కుర్చీ కోసం ఎలాంటి ఫైట్ లేదు.. సిద్ధరామయ్య

బెంగళూరు: కర్ణాటకలోని అధికార కాంగ్రెస్‌లో అధికారం కోసం కుమ్ములాట జరుగుతోందంటూ వస్తున్న ఊహాగానాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి సీటు కోసం ఎలాంటి ఘర్షణలు జరగడం లేదన్నారు.సంక్రాంతి తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి సీటు కోసం ఫైట్ జరుగనుందంటూ బీజేపీ సోషల్ మీడియా పోస్టుపై మీడియా ప్రశ్నించినప్పుడు 'ఫైట్ ఎక్కడ? అనవసరమైన ప్రశ్నలు అడుగుతున్నారు. అలాంటి ప్రసక్తే లేదు. ఇదంతా మీడియా సృష్టే' అని సిద్ధరామయ్య మండిపడ్డారు.విద్వేష ప్రసంగాల నిరోధక బిల్లుపై గవర్నర్‌ను బీజేపీ కలవాలని అనుకుంటున్నట్టు వస్తున్న సమాచారంపై మాట్లాడుతూ, ఈ బిల్లును గవర్నర్ తోసిపుచ్చలేదని చెప్పారు. బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం లభించిందని, గవర్నర్ బిల్లును ఆమోదించడం కానీ వెనక్కి తిప్పిపంపడం కానీ చేయొచ్చని అన్నారు. గవర్నర్ పిలిస్తే మాత్రం తాము వివరణ ఇస్తామని చెప్పారు. బళ్లారి అల్లర్ల ఘటనను ఖండిస్తూ బీజేపీ పాదయాత్ర చేపట్టనుండటంపై అడిగినప్పుడు, చేసుకుంటే చేసుకోవచ్చని, ఎవరు చేయవద్దని అంటారని ప్రశ్నించారు.



# కిలో నాటు కోడి ధర రూ. 1000కి పైమాటే

### రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ యమ డిమాండ్

హైదరాబాద్, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా నాటుకోళ్లకు డిమాండ్ పెరిగింది. ధరలు అమాంతంగా పెరిగా యి. ఏపీలో కిలో ధర 2వేల నుంచి 2500 వరకు పలుకుతుండగా, తెలంగాణలో 1000 వరకు ఉన్నది. దీంతో పండుగ పూట నాటుకోడి తినాలన్న కోరిక నెరవేరడం లేదు. ఈ ఏడాది నా టుకోళ్ల ఉత్పత్తి తగ్గడంతోపాటు, వీటిని పెంచే రైతుల సంఖ్య తక్కువగా ఉండటంతో కొరత ఏర్పడింది. ఖమ్మం, కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లోపాటు గోదావరి జిల్లాల్లో కూడా వీటి ఉత్పత్తి మందగించింది.

ఏపీలోని పందెం కోళ్ల కు రూ.5వేల నుంచి రూ.20 వేల వర కు విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు మిగతా జిల్లాల్లో సాధారణ ఫాంలలో పెంచిన క్రాస్ బ్రీడ్ నాటుకోళ్లు కేజీ రూ.700 నుంచి రూ.1000 వరకు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో యాట మాంసం ధర 800 నుంచి 900 పలుకుతుండగా, నాటుకోడి మాంసం ధర దానికి రెట్టింపు ఉండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రాయిలర్ చికెన్‌తోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల బ్రాయిలర్ చికెన్ ధర కూడా పెరిగినప్పటికీ ..కొంతవరకు ధరలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం బ్రాయిలర్ చికెన్ ధర కేజీ రూ.300 నుంచి రూ.320 వరకు పలుకుతున్నది.



# ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్

మారాయని ప్రశంసించారు.

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా తన స్థానాన్ని పదిలం చేసుకుంది. ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. వ్యవసాయ ఉత్పత్తులు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పాల ఉత్పత్తిలో నెంబర్ వన్ రికార్డు మనదే. వ్యాక్సిన్ల అతి పెద్ద ఉత్పత్తిదారు కూడా ఇండియానే. గత 11 ఏళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ డేటా వినియోగదారుగా కూడా ఇండియా నిలిచింది' అని ప్రధాని తెలిపారు.

మూడురోజుల పర్యటనలో భాగంగా శనివారం నాడు గుజరాత్‌లోని సోమనాథ్‌కు వచ్చిన ప్రధాని ఆదివారం నాడు స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా శౌర్య యాత్రలో పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీనికి ముందు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు.

# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ

కొత్త వెబ్‌సైట్‌లో పరిశ్రమలు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాలు, గేమింగ్ జోన్లు, నివాస పథకాలు, ప్లాట్ల కొనుగోళ్లు, అనుమతుల కోసం ఆన్‌లైన్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

ఫ్యూచర్ సిటీ రూపకల్పన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో జరుగుతోంది. ప్రాజెక్టు మొదట 32 గ్రామాల 432 చ.కి.మీ విస్తీర్ణంలో ప్రారంభించబడగా, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 56 గ్రామాల 765 చ.కి.మీ విస్తీర్ణానికి విస్తరించబడింది. ఇక్కడ ఐటీ, ఫార్మా సంస్థలతో పాటు అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు, వినోద కేంద్రాలు, గేమింగ్ జోన్లు కూడా ఏర్పాటవుతున్నాయి. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' విజయవంతం కావడంతో పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరిగింది.

ప్రాజెక్టు సరిహద్దులు నిర్ణయించడానికి 20 మంది సర్వేర్లు భూములను పరిశీలిస్తున్నారు. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ శాశ్వత కార్యాలయం ఫిబ్రవరి వరకు ప్రారంభించనుంది. ప్రజలకు వివిధ ప్రశ్నలకు సమాధానాలు అందించేందుకు వెబ్‌సైట్‌లో ఫీూుం విభాగం కూడా ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా భవిష్యత్ నగరానికి సంబంధించిన అన్ని సమాచారం సులభంగా, నిశితంగా అందుతుంది.

# 547 కోట్లు కొల్లగొట్టిన మోసగాళ్లు

సత్తుపల్లి, జనవరి 11 :

మోసపూరిత ఫైల్స్ పంపి అమాయకుల నుంచి రూ.547 కోట్లు కొల్లగొట్టిన 17 మంది సైబర్ నేరగాళ్ల ఆట కట్టించినట్లు ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. వీరంతా సైబర్ నేరాలకు పాల్పడుతూ వచ్చిన డబ్బును మ్యూల్ ఖాతాలకు, ఆ తర్వాత సొంత ఖాతాలకు మళ్లించి సొమ్ము చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని వీఎం బంజర్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన మోదుగు సాయికిరణ్ గతేడాది డిసెంబరు 24న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఈ కేసు విచారణ సందర్భంగా మొదట ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎర్రబోయినపల్లికి చెందిన పోట్రు ప్రవీణ్‌ను అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. నిందితుల వద్ద ఉద్యోగాలు చేస్తూ ఈ మోసంలో సహకరించిన వారు, వచ్చిన డబ్బును ఖాతాల్లోకి మళ్లించేందుకు అమాయకులతో మోసపూరితంగా ఖాతాలు ఓపెన్ చేయించారని, ఇలా మొత్తం రూ.547 కోట్లు దోచేశారని తెలిపారు. ఈ మోసంతో సంబంధమున్న మొత్తం 17 మందిని ఆదివారం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరంతా అంతర్జాతీయ సైబర్ క్రైం నేరస్థులతో జతకట్టి ఆస్ట్రేలియా, కంబోడియా తదితర దేశాల్లో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ.. వాటి ద్వారా మన దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు విదేశాల వారిని కూడా మోసగిస్తున్నారని సునీల్‌దత్ తెలిపారు.

## మా వద్ద వేలాది సూసైడ్ బాంబర్లు

న్యూఢిల్లీ, జనవరి 11 : 'వేలాది సూసైడ్ బాంబర్లు దాడి చేయడానికి మా వద్ద సిద్ధంగా ఉన్నారు' అంటూ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజర్ మరోసారి భారత్‌కు హెచ్చరికలు చేశాడు. మసూద్ అజార్ మాట్లాడిన ఒక ఆడియోను ఆ సంస్థ విడుదల చేసింది. అయితే ఈ ఆడియో సందేశాన్ని ఏ రోజున విడుదల చేసింది నిర్ధారణ కాలేదు. ఈ సందేశంలో తన కేడర్ బలం గురించి మసూద్ చాలా గొప్పగా, అతిశయోక్తిగా చెప్పడం వినిపించింది.

'మా దగ్గర ఒకరు, ఇద్దరు, వందలు కాదు. వేయి కూడా కాదు.. వాస్తవ సంఖ్యను వెల్లడిస్తే ప్రపంచ మీడియాలో కలకలం సృష్టిస్తుంది' అని పేర్కొన్నాడు. తమ సంస్థలో జరిపే నియామకాలు భౌతిక లాభాలు, వీసాలు, వ్యక్తిగత ప్రయోజనాలు కోరుకోవని, బలిదానం మాత్రమే కోరుకుంటాయని ఆయన అన్నాడు. కాగా పహల్గాం ఉగ్ర దాడి తర్వాత గత ఏడాది ఏప్రిల్ 22న పాకిస్థాన్‌లోని బహావల్పూర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో 26 మంది మృతి చెందగా, అందులో 10 మంది అజర్ బంధువులు కూడా ఉన్నారు.

## నేవీ మాజీ చీఫ్ అడ్మిరల్‌కు సర్ నోటీసు

### సర్ ఫారాలను సవరించాలన్న అరుణ్ ప్రకాశ్

న్యూఢిల్లీ : తన గుర్తింపు నిరూపించుకోవాలంటూ నేవీ మాజీ చీఫ్ అడ్మిరల్ అరుణ్ ప్రకాశ్‌కు ఈసీ నుంచి నోటీసులు అందాయి. దీనిపై ఆయన 'ఎక్స్'లో స్పందిస్తూ, 'సర్' ఫారాలు అవసరమైన సమాచారాన్ని రాబట్టలేకపోతే వాటిని సవరించాలని అన్నారు. 'బూత్ స్థాయి అధికారి తన ఇంటికి మూడుమార్లు వచ్చారు. అప్పుడే.. అదనపు సమాచారాన్ని అడిగి ఉండచ్చు.కానీ అలా చేయలేదు. 82, 78 ఏండ్లు ఉన్న నాకు, నా భార్యకు నోటీస్ ఇచ్చారు. 18 కి.మీ. దూరంలో ఉన్న రెండు వేర్వేరు చోట్లకు.. వేర్వేరు తేదీల్లో హాజరుకావాలని తెలిపారు' అని 'ఎక్స్'లో వివరించారు. గోవాలో ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియలో భాగంగా ఆయనకు నోటీసులు అందాయి. 40 ఏండ్లు భారత సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయనకు ఎదురైన ఈ అనుభవం వైరల్ అయ్యింది.



# రాష్ట్రంలో నివాసయోగ్య నగరంగా ఖమ్మం

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు 54వ డివిజన్ లో ఎన్టీఆర్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జనవరి 11 (అక్షరం న్యూస్)**





రాష్ట్రంలో నివాస యోగ్య నగరంగా ఖమ్మం ముందు వరుసలో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రి, ఆదివారం ఖమ్మం నగరం 54వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పార్క్ ను మంచిగా నిర్వహణ చేస్తూ, ఇంకనూ కావాల్సిన సిసి కెమెరాలు, గ్రాస్ కార్పెట్ తదితరాలను సమకూర్చుకోని అభివృద్ధి పర్చుకోవాలన్నారు. రోడ్లను ఆక్రమించుకోవద్దని, పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రోడ్ల విస్తరణకు సహకరించాలని అన్నారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు పెట్టడంతో సమస్యలు వస్తున్నాయని, అధికారుల ప్లాన్ ప్రకారం సహకరించాలని అన్నారు. ఇబ్బందులు తాత్కాలికంగా ఇబ్బందులు వచ్చిన విస్తరణతో అభివృద్ధి తో పాటు వ్యాపారాలు మంచిగా జరుగుతాయని అన్నారు. కొంతమందికి ఇబ్బంది కల్గిన, ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ లో ఖమ్మం నగరం ఒక్కటే నివాసయోగ్య నగరంగా మారిందని, శాంతి భద్రతలు, పచ్చదనం, పరిశుభ్రత పాటిస్తే అంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. జాతీయ రహదారులు ఖమ్మం మీదుగా వెళుతున్నాయని, రాబోయే కొద్దీ రోజుల్లో రాజమండ్రి కి గంటన్నర, హైదరాబాద్ కు రెండున్నర గంటల్లో వెళ్లొచ్చని అన్నారు. ప్రజలు రోడ్ల వెడల్పుకు సహకరిస్తే, ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, రోడ్ల వెడల్పుతో వ్యాపారం అభివృద్ధి తో పాటు, నగరం అందంగా ఉంటుందని మంత్రి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా వుండే నగరం అందించే బాధ్యత అందరిపై ఉందని, కాలుష్యం తగ్గించాలని, నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడుతున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు, రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 54వ డివిజన్ నందు 93.70 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధి చేశామని అన్నారు. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు, నగరంలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అన్నారు. నగరాన్ని





పచ్చదనం తో, పరిశుభ్రంగా ఉంచేలే సహకరించాలని తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో ఫుట్ పాత్, పార్కుల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు, భోగి పండ్లతో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, కార్పొరేటర్లు, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ ధరణి కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 (అక్షరం న్యూస్)**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ లో నేషనల్ యూత్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ కాలనీలో ఔట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం సీఐ నాగరాజు హజరయ్యారు. ఆయన చేతుల మీదుగా సేవ్ భద్రాచలం యూత్ అనే సామజిక అవగాహన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. సీఐ నాగరాజు ఆటగాళ్లతో కొంచెం సేపు బ్యాడ్మింటన్ ఆడి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్పూర్తితో పాటు సమాజం పై అవగాహన పెంచే కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. భద్రాచలం పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మకం లేదా కొనుగోలు చేస్తే తన పర్సనల్ నంబర్‌కు నేరుగా సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గంజాయి బాధితుల కు రక్షణ ఫౌండేషన్ ద్వారా కౌన్సిలింగ్ అందించి తగిన సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై స్వప్న మాట్లాడుతూ, మొబైల్ అడిక్షన్ కూడా యువత భవిష్యత్తుకు తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. సోషల్ మీడియా రీల్స్ వల్ల యువత తప్పుదారి పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి దూరంగా ఉండి క్రీడలు, చదువు ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ దిశగా రక్షణ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడతాయని ఆమె పేర్కొన్నారు. సమాజ అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్న డిపో యూత్ సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు,భూక్యా రంగ, చింతిర్యాల రవి, సున్నం భూలక్ష్మి, డా. మల్లేష్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, బత్తుల రమేష్, నరేందర్, బాలు, ఆనంద్, తాళ్ళ శివ, సున్నం వినోద్, కణితి నవీన్, యాలం సురేష్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్--1 లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్--2 లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.

పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# నదీ సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని చేసి భక్తి భావం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 11 (అక్షరం న్యూస్)**

పంచభూతాల్లో ముఖ్యమైనది గంగా మాత అని ప్రతి మనిషికి నీరు అనేది చాలా అవసరమని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి కరకట్టల పక్కన సాంప్రదాయం ఉట్టిపడేలా గోదావరి హారతి నిర్వహించడం వలన గోదావరి నది ప్రాముఖ్యత ప్రజల్లో అవగాహన పెంపొందించి నది సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని చేసి భక్తి భావం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్టల దగ్గర ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా ఏర్పాటుచేసిన నదీ హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించిన అనంతరం నదిహారతి జ్యోతి వెలిగించి అర్చకుల దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులలో భక్తి భావం మరియు స్థానిక సాంప్రదాయాల పరిరక్షణ దృష్ట్యా భక్తులలో ఆధ్యాత్మికత పెంపొందించి నదీ సంరక్షణలో భాగస్వామ్యం చేయడానికి, శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వేరే రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ప్రతి ఆదివారం గోదావరి అమ్మ నదిహారతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత నెల 27వ తారీఖు నాడు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి దేవస్థానం అర్చక స్వాములు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగు తుందని, ఇంకా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించాలని అన్నారు. అనంతరం నదిహారతి కార్యక్రమం తిలకించడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడానికి వెయ్యి రూపాయలు అర్చక స్వాములకు జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, సిఎస్ఆర్ సమ్మేట్ డైరెక్టర్ సుమంత్, అర్చక స్వాములు రవికుమార్, వజ్జల రవి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్యం మన భవిష్యత్తుకు ముప్పు

## జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యకర సమాజం

ప్రస్తుత కాలంలో అభివృద్ధి పేరుతో మనం చేస్తున్న అనేక చర్యలే మన జీవితాలకు ముప్పుగా మారుతున్నాయి. వాటిలో అత్యంత ప్రమాదకరమైనది కాలుష్యం. గాలి, నీరు, నేల కాలుష్యాలు రోజురోజుకూ పెరుగుతుండటంతో మానవ ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. కాలుష్యం కేవలం ప్రకృతి సమస్య మాత్రమే కాదు, ఇది సమాజ ఆరోగ్యానికి, రాబోయే తరాలకు పెను ప్రమాదంగా మారుతోంది.

గాలి కాలుష్యం -- నిశ్శబ్ద హంతకుడు

వాహనాల పొగ, పరిశ్రమల నుంచి వెలువడే విష వాయువులు, చెత్తను కాల్చడం వంటి చర్యల వల్ల గాలి కాలుష్యం తీవ్రంగా పెరిగింది. దీని ప్రభావంతో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులు, అలర్జీలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు గాలి కాలుష్యానికి ఎక్కువగా గురవుతున్నారు.

నీటి కాలుష్యం

జీవనాధారానికి గండం

కాలువల్లో పరిశ్రమల వ్యర్థాలు, పట్టణ మురుగు నీరు కలవడంతో నదులు, చెరువులు కలుషితమవుతున్నాయి. శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల డయేరియా, టైఫాయిడ్, చర్మ వ్యాధులు విస్తరిస్తున్నాయి. నీటి కాలుష్యం వల్ల వ్యవసాయం కూడా దెబ్బతింటూ, ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతోంది.

ప్లాస్టిక్ కాలుష్యం భూమికి భారంగా

ఒక్కసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కుళ్లకపోవడంతో నేల సారాన్ని తగ్గిస్తున్నాయి. ప్లాస్టిక్ వల్ల పశుపక్షులు ప్రాణాలు కోల్పోతుండగా, చివరికి అదే మన ఆహార గొలుసులోకి చేరి మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తోంది.

పరిష్కారం మన చేతుల్లోనే

కాలుష్య నివారణకు ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది.

వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించి ప్రజా రవాణా, సైకిల్ వినియోగం పెంచాలి.

చెత్తను వేరు చేసి పారవేయాలి, చెత్తను కాల్చడం మానుకోవాలి.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ అనుకూల వస్తువులు ఉపయోగించాలి.

చెట్లు నాటడం, ఉన్న చెట్లను సంరక్షించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చు.

నీటి వనరులను కలుషితం చేయకుండా కాపాడుకోవాలి.

భవిష్యత్ తరాల కోసం ఈ రోజు నుంచే

కాలుష్యాన్ని నియంత్రించకపోతే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేము. ప్రకృతిని కాపాడుకోవడం అంటే మనల్ని మనమే కాపాడుకోవడం. శుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన జీవనం అందాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది.

కాలుష్యానికి చెక్ పెట్టే బాధ్యత మన అందరిదే. ఇవాళ తీసుకునే చిన్న నిర్ణయాలే రేపటి సమాజాన్ని ఆరోగ్యంగా తీర్చిదిద్దుతాయి.




## రఘు నాథపాలెం మండలం వర ప్రదాయిని

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

- -దశాబ్దాల సాగునీటి కల సాకారం చేయనున్న మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
- -లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల
- -66 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
- -36 చెరువులకు పైప్ లైన్ ద్వారా సాగునీరు... 3 వేల ఎకరాలు ఆయకట్టు
- -ట్రైయల్ రన్ విజయవంతం
- -ఈ సీజన్ పంటలకు భరోసాగా కృష్ణమ్మ పరవళ్లు
- -సీఎం రేవంత్....మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం







**ఖమ్మం(టౌన్), జనవరి 11 (అక్షరం న్యూస్)**

సారవంతమైన భూములు రెక్కల కష్టం చేసే రైతులు.కానీ సాగునీరు కలగా మారింది.దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేసి రైతాంగం తలరాత మార్చాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు మంత్రి తుమ్మలగిరిజనుల భూములను సస్య శ్యామలం చేసేలా రఘునాథపాలెం మండలం వర ప్రధాయనిగా మారింది మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

రఘునాథ పాలెం మండలం.ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఈ మండలం ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉంది.అక్కడ భూములు సారవంత మైనవే కాదు ఖరీదైన భూములు.ఎకరం యాభై లక్షల నుంచి కోటి దాకా ధరలు ఉన్నాయి.సాగు నీటి వసతి లేక పోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఉద్యాన పంటలకు బాగా అనువైన భూములు కావడంతో ఖరీదు ఎక్కువ.గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సాగు నీటి కష్టాలు. దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురు చూపులు.ఇలాంటి తరుణంలో ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన తుమ్మల ఎన్నికల ప్రచారంలో సాగు నీటి కలను సాకారం చేసేలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తెస్తానని తుమ్మల వాగ్దానం చేశారు.రేవంత్ సర్కార్ కొలువు తీరడంతో ఇచ్చిన మాట నిలుపుకున్నారు మంత్రి తుమ్మల.

### మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ రూపకల్పన ఇలా

రఘునాథ పాలెం మండలం భూములకు పక్కనే సాగర్ కెనాల్ ఉన్నా మరోపక్క మున్నేరు ఉన్నా సాగు నీటి వసతికి అనేక ఆటంకాలు. భౌగోళికం గా భూములు కాలువ ఏరు కంటే ఎత్తుగా ఉండటంతో సాగు నీరు అందని దుస్థితి.ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే గా తుమ్మల ఎన్నికవ్వడం మంత్రి వర్గంలో ఉండడంతో తన సొంత నియోజక వర్గంలో రైతాంగం సాగు నీటి కలను సాకారం చేయాలని పట్టుదలతో తుమ్మల స్వయంగా రూపకల్పన చేసారు మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్కు నాగార్జున సాగర్ మేజర్ కెనాల్ పై వెంకటాయపాలెం డీఫ్ కట్ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి సాగు నీళ్ళను లిఫ్ట్ చేయడానికి రూపకల్పన చేసారు.

పంప్ హౌస్ వద్ద లిఫ్ట్ చేసిన నీళ్లు పైప్ లైన్ ద్వారా మంచుకొండ దేవర బోడు గుట్ట పై నిర్మాణం చేసిన డెలివరీ సిస్టర్న్ కు చేరుతాయి..సాగర్ కెనాల్ నుంచి 38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తే పైప్ లైన్ ద్వారా 9 కిలో మీటర్లు దూరంలో ఉన్న డెలివరీ సిస్టర్న్ కు చేరతాయిఅక్కడ నుంచి 36 చెరువులకు నీరు పైప్ లైన్లు ద్వారా చేరుతాయి.ఆరు సెగ్మెంట్ లుగా చెరువులను విడతల వారీగా నింపుతారు.మొత్తం పైప్ లైన్లు 35 కిలో మీటర్లు నిడివితో ఉన్నాయి.డెలివరీ సిస్టర్న్ నుంచి చెరువులకు గ్రావిటీ తో నీళ్ళు చేరతాయి.

### లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు నిరంతరం పరిశీలన చేస్తున్న మంత్రి తుమ్మల

మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.పంప్ హౌస్ పనులు పైప్ లైన్ పనులు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పలుమార్లు పరిశీలన చేసారు.

### పెరగనున్న భూగర్భ జలాలు....మత్స సంపద.. జీవ వైవిధ్యం

మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల రఘునాథ పాలెం మండలం సస్య శ్యామలం అవ్వడం తో పాటు, చెరువుల్లో సమృద్ధిగా నీరు నిలవ ఉంటే చుట్టు పక్కల భూగర్భ జలాలు పెరుగుతాయి.దాంతో బోరు బావులుతో సాగు చేసే రైతాంగం కు కష్టాలు తీరినట్లే. చెరువుల్లో నీరు నిండుగా ఉంటే చేపలు పెరగడం తో మత్స్య కారులకు ఉపాధి కలుగుతుంది.చెరువుల్లో నీరు నిండుగా ఉండటం వల్ల కుల వృత్తులు వారికి ఉపాది అవకాశాలతో పాటు జీవ వైవిధ్యం తో



పల్లెలు పచ్చగా మారతాయి.మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు కింద ఎక్కువగా గిరిజనులు ఉన్నారు.దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ మంత్రి తుమ్మల సీఎం రేవంత్ అపర భగీరథులు గా నిలిచారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..







## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పత్తి

# మార్కెట్ హమాలీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ...







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రత్తి హెూల్ సేల్ మార్కెట్ వద్ద హమాలీలకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు డిస్టిక్ జాయింట్ సెక్రెటరీదారా శ్రీనివాసరావు , జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు,, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ఈ వారం రోజులు ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ చేయాలని నిర్ణయించారు. ఎనిమిదవ రోజు ప్రత్తి మార్కెట్ దగ్గర కార్మికులకు అన్న ప్రసాదం గుడిపల్లి బాలకృష్ణ స్పాన్సర్ చేసినారు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సెక్రటరీ కటిక వెంకటేశ్వరరావుపత్తి మార్కెట్ లో గల హమాలి వర్కర్స్ మొదలగువారు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి సీఎం ఆర్ఎఫ్

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గంలోని కారేపల్లి జూలూరుపాడు ఏన్కూర్ కొణిజర్ల వైరా మండలాలకు చెందిన 143 మంది లబ్ధిదారులకు 43 లక్షల 80 వేల విలువైన సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పంపిణీ చేశారు అలాగే ఏన్కూరు మండలానికి చెందిన 45 మంది లబ్ధిదారులకు 45 లక్షల 5 వేల 220 రూపాయల విలువైన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వారికి చేయూతగా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన అన్నారు. అలాగే అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థికంగా





ఇబ్బంది పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా చేయూతనందించి కుటుంబానికి ఆదుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. పమ్మి అశోక్ కట్ల సంతోష్ వీరంశెట్టి సీతారాములు. వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై తల్లాడ పోలీసులు దాడులు..

- తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం బాలపేట గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తల్లాడ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు, మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. నిందితుల నుండి 19, 050/- రూపాయల నగదు, 4 కోళ్లను,12 కత్తులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కోడి పందాల నిర్వహకుడు వేముల శ్రీనుపై గతంలో కూడా ఇటువంటి కేసులలో ఉన్నట్లు గుర్తించామని, ఇతనిపై సస్పెక్ట్ షీట్ తెరవబడుతుందన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని గుర్తించి బైండోవర్ చేస్తునట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

- ఉదారతను చాటుకున్న గ్రామీణ వైద్యులు..



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 11/అక్షరం న్యూస్:

మండలంలోని చిన్న కోమటి పల్లె గ్రామానికి చెందిన అర్ ఎం పి వైద్యుడు తిరునగరి వేణుగోపాల్ సతీమణి వైష్ణవి ఇటివల మృతి చెందగా బాధిత కుటుంబాన్నీ జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో ఆదివారశీ పరామర్శించారు. అనంతరం వైష్ణవి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ వేణుగోపాల్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జమ్మికుంట, ఇల్లంద కుంట మండలాలకు చెందిన వైద్యులు రూ 40 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.. ఈ కార్యక్రమములో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మండల జయమూర్తి, వేముల అశోక్, సలీం పాషా పంజాల తిరుపతి,, ధీటి భీమన్న, కొడం శంకర్,నాగేశ్వర్ రావు షిండే, ఆశ శీ రాజేందర్, హరి, శీను, చిరంజీవి, దామోదర్, తుక్కరావు, తదితరులు పాల్గొన్నారు..

## ఖిలాషాపురం లో ఘనంగా ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 11 :

వడ్డెర కుల గర్వకారణుడు, శ్రమజీవుల స్ఫూర్తి పురుషుడు, ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలు మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంలో శివరాత్రి రాజు ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్దానిక బస్టాండ్ లోఆయన చిత్రపటానికిఅబశ్రీశ్రీ పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరంశివరాత్రి రాజు మాట్లాడుతూ, ఒడ్డే ఓబన్న శ్రమను జీవన విధానంగా మలచుకుని, వడ్డెర కుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో శ్రమకు గౌరవం తీసుకురావడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.వడ్డెర యువత విద్య, ఐక్యతతో ముందుకు సాగాలని, ఒడ్డే ఓబన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లేపురాములు,శివరాత్రి వెంకన్న,ముదిరాజ్ జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్, అంజయ్య, శివయ్య, కొంరు మల్లయ్య, కొంరయ్య, యాదగిరి, ఈదయ్య,రాజయ్య,వెంకటయ్య,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

- స్వతంత్ర ఉద్యమంలో వడ్డే ఓబన్న విరోచిత పోరాటం
- వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పు దుర్గయ్య



కరీంనగర్/ఇల్లందకుంట/జనవరి 11/అక్షరం న్యూస్ :

వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని వడ్డెర సంఘం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య అన్నారు. ఇల్లందకుంట చౌరస్తాలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు.. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య మాట్లాడుతూ.... ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహెూన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు.ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య, మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని మల్లేష్, సభ్యులు ముద్దం కుమార్, ముద్దం అనిల్,ధారం మహేష్, పెరుమాండ్ల రాజయ్య వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ మీ ప్రాణాలను ఇతరుల ప్రాణాలను కాపాడుకోండి

- హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 11/అక్షరం న్యూస్:

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ....వాహనాల్లో పరిమితికి మించి లోడ్ లేదా ప్రయాణికులను రవాణా చేయడం భారతీయ రహదారి భద్రతా నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరం అధిక బరువు వల్ల వాహనం బ్రేకులు సరిగ్గా పడవు, దీనివల్ల ప్రమాదాలు జరుగుతాయి.పరిమితికి మించిన బరువు వల్ల టైర్లు పేలిపోయే అవకాశం ఉంది.ఓవర్లోడ్ వాహనాల వల్ల రోడ్లు త్వరగా పాడైపోతాయి.ఓవర్లోడ్ వాహనాల వల్ల రోడ్లు త్వరగా పాడైపోతాయి. నిబంధనలు అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్స్ను మూడు నెలల పాటు రద్దు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్ సి) లో సూచించిన 'గ్రాస్ వెహికల్ వెయిట్ల (జివిఎం) ను ఎప్పుడూ మించకూడదు.ప్రయాణికుల వాహనాల్లో సీటింగ్ సామర్థ్యం మేరకు మాత్రమే ప్రయాణించాలి.ఓవర్లోడ్ ఉన్న వాహనాలను గుర్తించినప్పుడు, అదనపు లోడ్ను డ్రైవర్/యజమాని స్వంత ఖర్చుతో అక్కడే అన్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ సురేష్ , పాల్గొన్నారు.

# పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ ముఠా సైబర్ దోపిడీ రూ. 547.00 కోట్లు..



- అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్ల ద్వారా మోసం..
- తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు..
- 24 మందిపై కేసు నమోదు, కేసులో మొత్తం 18 మంది అరెస్టు...
- క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న దర్యాప్తు...
- ఎవరిని ఉపేక్షించేది లేదు
- సైబర్ నేరగాళ్ల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి..
- వియం బంజారా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరం న్యూస్)
సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్, ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా ఖమ్మం జిల్లా పోలీసులు తేల్చారు. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన మొత్తం 18 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికిరణ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారని గుర్తించామన్నారు.కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహా కిరాణం అండ్ డెయిరీ ఖ్షాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని, వారికి ఉద్యోగం ఇచ్చి, వారితో ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు.ఈ నేరస్తులు అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్థులతో జతకట్టి విదేశాలలో కాల్ సెంటర్లు నిర్వహిస్తూ వాటి ద్వారా దేశంలోని పౌరులకు పెట్టుబడి, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, బెట్టింగ్, షేర్ మార్కెట్లో పెట్టుబడులు మరియు క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ పేరుతో మోసగించి, ఎవరైనా బాధితుడు వారి మాటలకు ఆకర్షించబడితే అతనిని వారి టెలిగ్రామ్ గ్రూపులలో సభ్యునిగా చేర్చి, తర్వాత వారికి మోసపూరిత లింకులు పంపి వారి అకౌంట్లో నుండి డబ్బులను ఖాళీ చేయడం జరుగుతుంది.వీరు మొదట సైబర్ క్రైమ్ ద్వారా వచ్చిన నేరపు సొత్తును, వీరి ఏజెంట్ల ద్వారా తెరిపించిన బ్యాంక్ అకౌంట్లోకి బదిలాయించేవారు. తర్వాత ఇట్టి సొమ్మును కొన్ని కరెంట్ ఎకౌంట్లోకి మార్చి, చివరగా తమ పర్సనల్ ఎకౌంట్లోకి అట్టి డబ్బులు చేర్చి, ఖూ ఽశీశ్రీశ్రీఖీతీ మరియు ఆతీఎజూశీ ఖబతీతీవఅషవ రూపంలోకి మార్చినట్టుగా తేలినది. ఇట్టి కేసు విచారణలో భాగంగా మొదట పోట్రు ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగినది. అలాగే నిందితుల బ్యాంక్ అకౌంట్లో సహాయంతో వారికి ఎకౌంట్లు ఇచ్చి సహకరించిన పలువురు వ్యక్తులను మరియు అకౌంట్స్ ను గుర్తించడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు కొనసాగుతుందని నిందితులెవరిని ఉపేక్షించేది లేదని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు.సైబర్ నేరగాళ్ళ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అత్యాశకుపోయి కేసుల్లో ఇరుకోవద్దని సూచించారు. ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు.అదేవిధంగా లింగపాలెం గ్రామానికి చెందిన జొన్నాదుల తిరుమల, కందుకూరి మణికంఠ, తన్నీరు మహేష్, గోళ్లమూడి నాగముఖేష్, కంచపోగు శ్రీనివాస్, రాయల అజయ్ కుమార్, రాయల గోపి, పల్లా గణేష్, రాయల గోపిచంద్, కందుకూరి జగదీష్, కరీంగనర్ కు చెందిన తాటికొండ రాజులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోట్రు ప్రవీణ్ ను ఇప్పటికే అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సీపీ సునీల్ దత్ వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్, సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 వైరా (అక్షరం న్యూస్)
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 264 మంది ముస్లిం మైనారిటీ మహిళ లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుట్టుమిషన్లు పంపిణీ చేశారు అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దీవించిన అందరికీ ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుంది కాబట్టి ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవించాలని మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని స్నేహభావంగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన భావంతో పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రైతు భీమా మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల లో కేసీఆర్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ పేరుకే పథకం కానీ ప్రజలకు లబ్ధి చేకూరలేదని కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే ఈ ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గంలో సుమారు 4500 ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులు త్వరలోనే గృహప్రవేశాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తిరిగి రెండో విడత ఏప్రిల్ నెలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికీ నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పనిచేసే నాయకత్వాన్ని ఎప్పుడు బలపరచాలని పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఎల్లవేళలా దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగన్న వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ పమ్మి అశోక్. పొదిల హరినాథ్. రాంపుడి రోశయ్య కట్ల సంతోష్ వీరంశెట్టి సీతారాములు దాసరి దానియల్ పల్లపు కొండలు. బత్తుల గీత ఐదు మండలాల ఎంపీడీవోలు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా 11 (అక్షరం న్యూస్)
దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో త్వరలో జరుగుతున్న మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీలో విజయ కేతనం ఎగర వెయ్యాలని దానికి అనుగుణంగా కార్యకర్తలు నాయకులు పనిచేసే విధంగా ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల ని డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగా జనార్దన్ రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ ముళ్లపాటి సీతారాముల తో పాటు సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వచర్ల గ్రామం లో సి సి కెమెరాలు పునరుద్ధీకరణ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నాలుగు సంవత్సరాలు నిద్రావస్తలో ఉన్న సి సి కెమెరాలను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆదివారం రోజున పునరుద్ధీకరణ పనులను ప్రారంభించారు.నాలుగు సంవత్సరాలుగా నిద్రావస్థలో ఉన్న సి సి కెమెరాలను అధికారులు పట్టించుకోలేదు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చొరవ తీసుకొని సి సి కెమెరాల పనులను ప్రారంభించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ని కల్వచర్ల గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యురాలు మల్యాల పద్మ, బూస కనకయ్య, బూస అజయ్,బూడిద సంపత్, కోలిపాక చంద్రయ్య,ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన మెంగని రాజు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-11(అక్షరం న్యూస్)
ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెశీగని రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులగా ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు సభ్యులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగనిన శ్రీనివాస్ , ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత. పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నరసయ్య. మద్దికుంట బత్తుల దేవేందర్. చీకోడ్ బాధ నరేష్..లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో సంఘం లో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం నేటి పత్రికరంగంలో నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ అందరితో పేరు మన్నలను పొందుతున్న మేకార్తి పత్రిక శ్రీనివాస్, దబ్బెడ రమేష్ (మన ప్రగతి న్యూస్) పాత్రియలను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సభ్యులు రాజకీయ రంగంలో ఎత్తుకు ఎదగాలని అన్నారు,వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలని అన్నారు, మున్నూరు కాపులు సత్తా చాటాలని అధిక మెజార్టీతో గెలవాలని కోరారు, కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉమ్మడిగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు. బొప్ప నరసన్న అల్లం లక్ష్మణ్ కుక్కల దేవేందర్ శీలం స్వామి మేంగని మనోహర్ జిల్లెల్ల మల్లేశం తోట ధర్మేందర్ వరద దినేష్ లక్ష్మీనారాయణ రాజ్యం మరిపెల్లి మధు సుధాకర్ వరి లక్ష్మణ్ బాలయ్య నాగరాజు మెంగని రాజు దేవేందర్ అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

# విశ్వబ్రాహ్మణుల్లో చిగురిస్తున్న ఆశలు





- **ఏండ్ల' సంఘర్షణ కు ఫలితంగా కార్పొరేషన్ ఏర్పాటు.**

సుల్తానాబాద్, అక్షరం న్యూస్ ప్రతినిధి,(పెద్దపల్లి జిల్లా),జనవరి 11 ,(మహమ్మద్ యూసుఫ్ అలీ)

మన సంప్రదాయంలో విశ్వకర్మ దేవతను సమస్త సృష్టికి శిల్పిగా భావిస్తారు. దేవలోక నిర్మాణాలు, ఆయుధాలు, రాజప్రాసాదాలు, దేవాలయాలు విశ్వకర్మ సృష్టులుగా పురాణాలు పేర్కొంటాయి. అదే సంప్రదాయం నుంచి పుట్టినవారే విశ్వబ్రాహ్మణులు. ఐదు ప్రధాన శాఖలు విశ్వబ్రాహ్మణులు ఐదు ప్రధాన వృత్తి ఆధారిత శాఖలుగా విభజించబడ్డారు. వీరిని పంచ విశ్వబ్రాహ్మణులు అని కూడా అంటారు. ఈ ఐదు వర్గాలు కలిసి భారతీయ నాగరికతను భౌతికంగా, సాంస్కృతికంగా బలోపేతం చేశాయి. దేవాలయ సంస్కృతి ,విశ్వబ్రాహ్మణుల అద్భుత కృషి దక్షిణ భారతదేశంలోని బ్రహదీశ్వర ఆలయం, రామప్ప ఆలయం, లేపాక్షి, హంపీ వంటి అద్భుత శిల్పసంపదకు మూలకర్తలు విశ్వబ్రాహ్మణులే. శాస్త్రీయ ప్రమాణాలతో, వాస్తు నియమాలతో నిర్మించిన ఈ కట్టడాలు నేటికీ ఇంజినీరింగ్ అద్భుతాలుగా నిలుస్తున్నాయి. విద్య, శాస్త్ర విజ్ఞానం విశ్వబ్రాహ్మణులు కేవలం చేతివృత్తులకే పరిమితం కాలేదు. వాస్తుశాస్త్రం శిల్పశాస్త్రం యంత్రవిజ్ఞానం లోహశాస్త్రం వంటి రంగాల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని తరతరాలకు అందించారు. గురు,శిష్య పరంపర ద్వారా ఈ విజ్ఞానం కొనసాగింది. కానీ కాలక్రమంలో విశ్వబ్రాహ్మణులు సామాజికంగా, రాజకీయంగా తగిన గుర్తింపు పొందలేకపోయారు. శాఖలుగా విడిపోయి జీవన సంఘర్షణ లో పొట్ట పోసుకోవడం కోసం దారులు వెతుక్కునే పని లో తన అస్తిత్వాన్ని కోల్పోయే స్థానం లో కి చేరిపోయారు. దీనికి తోడు అభివృద్ధి చెందిన సాంకేతిక ప్రమాణాలు వీరిని ఇంకా వెనక్కి నెట్టి వేశాయి.

సాంకేతిక అభివృద్ధి పేర జరుగుతున్నాఈ తతంగాన్ని ప్రభుత్వం నిలువరించలేక పోవడం తో పాటు ఈ చిరు వృత్తి కళాకారులకు ప్రత్యామ్నాయం చూపక పోవడం తో వీరి జీవన విధానం రోజు రోజు కు క్షీణించి కూలి లు గా జీవనం సాగించే దుస్తితి కు చేరుకోవడం మనం చూడవచ్చు. వీరిని ప్రబుత్వాలు ఎన్నికల సమయం లో ఉపయోగించుకున్నారే గాని రాజకీయ ప్రాతినిద్యం కేటాయించడం లో శ్రద్ద చూప లేక పోయాయి. అడపా దడపా ఒకరిద్దరు రాజకీయ ప్రతినిద్యం కోసం సంఘర్షించినా అంతగా వారిని ఆదరించ లేధు. తద్వార కాల క్రమేణా సంప్రదాయ వృత్తులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో క్రమంగా క్షీణించే దశ కు చేరుకున్నాయి. విశ్వబ్రాహ్మణుల వృత్తులు కేవలం జీవనోపాధి మాత్రమే కాదు భారతీయ సాంస్కృతిక వారసత్వం. రాతిలో ప్రాణం పోసిన చేతులు, లోహంలో చైతన్యం నింపిన మెదడు విశ్వబ్రాహ్మణుల ప్రత్యేకత. భారతీయ నాగరికతను కేవలం ఆలోచనల్లోనే కాదు, కళ్లకు కనిపించే రూపంలో నిలిపిన శిల్పకారులే విశ్వబ్రాహ్మణులు. దేవాలయాలపై, వాటి కట్టడాలు, అద్భుత కళలను చూసి గర్వపడతాం. యునెస్కో వారసత్వ జాబితాల్లో పేరు రావడం విశ్వబ్రాహ్మణుల పని తనానికి నిదర్శనంగా ఒక వైపు ఉండగా మరో వైపు విశ్వబ్రాహ్మణ కుటుంబాలు నేడు కూలీ పనులతో బతుకు బండి ను సాగా దీయడం ఈ కళాకారుల నైపుణ్యానికి పాలకుల నిర్లక్ష్య ధోరణి కు ప్రతిబింబంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు దేవాలయాలను వారసత్వ సంపదగా ప్రకటిస్తాయి కోట్లాధి రూపాయలు కేటాయిస్తారు కానీ ఆ దేవాలయాలను నిర్మించిన విశ్వబ్రాహ్మణుల జీవితాలకు కోసం ఒక్క విధానం కూడా లేకపోవడం నిందనీయం. వారసత్వ పరిరక్షణ కమిటీల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు కూడ లేకపోవడం ముమ్మాటికి ప్రభుత్వాల నిర్లక్ష్య విధానాలే. కళ ను ఆదరించారే కానీ వృత్తి కళాకారులను విస్మరించారు. గత రాష్ట్ర సంఘ నాయకులు పూర్ణా చారి,జగదీష్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘాల సంఘటితం కోసం ఎన్నో పోరాటాలు,వినతి పత్రాలు సమర్పించినా ఆశించిన మేర గత ప్రబుత్వాలు స్పందిచక పోవడం వీరి అభివృద్ధి కోసం గత ప్రబుత్వాల చిత్త శుద్ది లేదని స్పష్టం అవుతుంది. సంఘ నాయకుల నిరంతర సంఘర్షన తో పాటు ప్రస్తుత ఇద్దరు ఎమెల్సి లు వీరి సమస్యలను అసెంబ్లీ లో ప్రస్తావించడం తో వీరి సమస్య రాష్ట్ర వ్యాప్త చర్చ కు దారి తీసింది. ఇదే క్రమం లో గత వారం విశ్వబ్రాహ్మణుల అబ్యున్నతి కోసం విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణ రావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కు వినతి పత్రం అంధ చేయడం తో విశ్వబ్రాహ్మణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్రం లోని 15 లక్షల మంధి విశ్వబ్రాహ్మణులు ఆశ వాహులుగా ప్రబుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద పల్లి నియోజక వర్గం లోని 15 వేల మంధి కు మేలు జరగబోతుందనే సంతోషం లో ఉన్నట్లు సంఘ నాయకులు కందుకూరి ప్రకాష్ రావు ఆశాభావం వ్యక్తపరుస్తూ ఎన్నో ఏండ్ల నుంచి నిర్లక్ష్యానికి బలైన ఈ వర్గాలకు న్యాయం చేకూర్చే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిన ఎమ్మెల్యేల కు కృతజ్ఞుతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణులు మన దేశ సంస్కృతికి నిలువుటద్దం.వారిని నిర్లక్ష్యం చేయకుండా వారిని మన దేశ కళా సంపద లో భాగస్వాములు చేస్తూ వృత్తి కళాకారులు గా గర్వించే స్థాయిలో ప్రబుత్వ చర్యలుండాలని కోరుకుందాం.

# సింగరేణి స్టేడియం పక్కన రూ.19 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణం

- **కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం పక్కన సింగరేణి యజమాన్యం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించింది. రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ ప్రాంతంలోని స్టేడియం గోడను ఆనుకొని జోన్-1 మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఈ డ్రైనేజ్ నిర్మిస్తున్నారు. తెలంగాణ చౌరస్తా నుండి జోన్-1 ఆఖరి లైన్ వరకు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో తారు రోడ్డు ఉంది. ఇక జోన్-1 నుండి రాంనగర్ మూలమలుపు వరకు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అప్పటి,ఇప్పటి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల తో సిమెంటు రోడ్డు నిర్మాణం జరిగింది. ఈ క్రమంలో సిమెంటు రోడ్డు పక్కనుండి సింగరేణి స్టేడియం గోడ ఉండడంతో రాశీనగర్ ఇతర ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరుతో ఈ ప్రాంతమంతా బురద మాయమై, చెత్తాచెదారం పేర్కొని పోయి, పందుల సైరవిహారం తో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ క్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టి యూసీ యూనియన్ నాయకులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు దీంతో అప్పటి జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఈ నిధులు కేటాయించారు.



దీంతో ప్రస్తుత జీఎం సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సివిల్ డీజీఎం బి. రాజేంద్రకుమార్ పర్యవేక్షణలో సూపర్వైజర్లు ఎండీ యాకూబ్ పాషా, బెల్లం శ్రీనివాస్,ఎంజీటి శ్రీనివాస్ పనులు చేయించుతున్నారు. 350 మీటర్ల దూరం వరకు నిర్మించే ఈ డ్రైనేజ్ పనులకు రూ.19 లక్షల నిధులు కేటాయించారు. 4 నెలల లోపు ఈ పనులు పూర్తి చేయాలి. ఈ డ్రైనేజ్ నిర్మాణం తో రాంనగర్ ప్రాంతంలో మురికి నీరు బయటికి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు తీరిపోతాయని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీతేజ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం కు, ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవస్థాన డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన నారెడ్ల శ్రీనివాసరావుని సన్మానించిన మంత్రి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సెంటినరీ కాలనీకి చెందిన ఆర్జి 3 ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, పురిగిరి క్షత్రియ పెటిక రాష్ట్ర సహాయ కార్యదర్శి నరెడ్ల శ్రీనివాసరావుని ఆదివారం సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, నిత్య పూజల పటిష్టతకు కృషి చేస్తానని తెలియజేసి తన నియమకానికి సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కి, మాజీ జెడ్పిటిసి ఎల్లే రామ్మూర్తికి, ఆర్జి-3



ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరిన బేగంపేట పాఠశాల విద్యార్థులు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 11 అక్షరం న్యూస్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట నుండి 45 మంది విద్యార్థులు 5 ఉపాధ్యాయులు ప్రముఖ రామోజీ ఫిలిం సిటీని, హైదరాబాదులోని కొన్ని స్థలాలను సందర్శించడం జరిగింది. హైదరాబాదులోని బిర్లా మందిర్, బిర్లా సైన్స్ మ్యూజియం, ఎన్టీఆర్ స్టాచు అంబేద్కర్ స్టాచు, జంతుప్రదర్శనశాలను సందర్శించడం జరిగింది.వీర్ల సైన్స్ మ్యూజియంలోని చాలా రకాల ఉపకరణాలను నిత్యం పాఠ్యాంశాలోని ఉన్నటువంటి అంశాలను కృత్యదానంగా పరిశీలించడం జరిగింది. అలాగే రామోజీ ఫిలిం సిటీ ని కూడా సందర్శించి చాలా మంచి అనుభూతిని పొందడం జరిగింది. విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు మల్కా రామ్ కిషన్ రావు, శ్రీనివాస్, శ్రీదేవి ,గీతాదేవి, రాజ కొమురయ్య పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## విజ్ఞాన విహారయాత్రకు శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 11/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండల కేంద్రానికి చెందిన శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీకి విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు.ఈ సందర్భంగా విద్యార్థులు రామోజీ ఫిలిం సిటీలోని వివిధ చిత్ర నిర్మాణ సెట్లు,సాంకేతిక విభాగాలు, వినోదాత్మక మరియు విజ్ఞాన ప్రదర్శనలను ఆసక్తిగా పరిశీలించారు. సినిమా రంగానికి సంబంధించిన అనేక అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం, అవగాహన మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ,ఇలాంటి విజ్ఞాన విహారయాత్రల ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞానం లభిస్తుందని, వారి సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యాపరమైన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ యాత్రలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 11/అక్షరం న్యూస్ :-

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సమావేశ గదిలో శ్రీ సంత్ సేవాలాల్ మండల సమితి ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందినటువంటి గిరిజన సర్పంచ్లతో సమావేశము జరిగినది.ఇట్టి సమావేశంలో సేవాలాల్ సమితి ఏ విధంగా అభివృద్ధి చెందాలే ఏ విధంగా అభివృద్ధి చేయడానికి మీ సహకరిస్తామని దానిమీద చర్చ జరగడం జరిగింది దానితో పాటు ఇక్కడ ఉన్నటువంటి సేవాలాల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అందరం కూడా ఏకస్తులమై అభివృద్ధి చేయుటకు అందరు సహకరించాలి. ఇదేవిధంగా నూతనంగా సర్పంచ్ గా గెలిచినటువంటి మా గిరిజన సోదరులందరూ కూడా తండాలను అభివృద్ధి చేసి తండాలలో నాయకత్వ లక్షణాలు కలిగినటువంటి లీడర్లను చేసేయటం కొరకు వచ్చే రోజుల్లో గిరిజనుల రాజ్యాధి రాజ్యాధికారం కొరకు ప్రతి ఒక్కరు కూడా సమన్వయంతోని పోరాటం చేసి అందరం కూడా ఐక్యంగా ఉండాలని ఉద్దేశంగా ఈ సమావేశములో చర్చించడం జరిగినది. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం చేయడం జరిగింది సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమతి అధ్యక్షుడు దస్రు నాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ బాలు నాయక్ సర్పంచులు నూనావత్ లక్ష్మణ్, భూక్య మంగ్త్య, మూడవత్ బుజ్జి శంకర్, బాలాజీ, శ్రీను, సామి, బద్రు, వీరన్న, కైక తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోయిన బ్యాగును ప్యాసింజర్స్ కు ఇచ్చి మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



శంకర్ ఓదెల/ పెద్దపల్లి జనవరి 11(అక్షరం న్యూస్)

ఫ్రీ బస్సుతో చితికిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలు అయినా కూడా. మర్చిపోయిన బ్యాగును ప్యాసింజర్ కు అందించి మానవత్వం చాటుకున్న సంఘటన పోత్కపల్లిలో చోటు చేసుకుంది స్థానిక వివరాల్లోకి వెళితే ఆదివారం ఓదెల మండలంలోని పోత్కపల్లిరైల్వే స్టేషన్లో సుమారు మూడు గంటల సమయంలో సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్లు స్టేషన్లో దిగిన తిరుపతి రమ్య ఇందుర్తి గ్రామానికి వెళ్లే క్రమంలో సెరుకు శేఖర్ ఆటోనుఎంగేజ్ తీసుకొని వెళ్లారు ఇందుర్తి గ్రామానికి వెళ్లి దింపి వచ్చే క్రమంలో అందులో ఎక్కిన ప్యాసింజర్ అందులోనే మర్చిపోవడం జరిగింది వెంటనే దాన్ని గమనించిన ఆటో డ్రైవర్ శేఖర్ వెంటనే ఇందుర్తి ఎక్స్ ఎంపీపీ గట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కు తెలియజేయడంతో వెంటనే ఆటో యూనియన్ అధ్యక్షుడు రంగు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో మర్చిపోయిన బ్యాగును ఆటోలో ప్రయాణించిన తిరుపతి రమ్య ను పిలిచి ఆ బ్యాగును ఓపెన్ చేసి పరిశీలించగా అందులో నాలుగు తులాల బంగారం 5000 రూపాయలు ఉన్నట్టు ప్రయాణికులు తెలిపారు ఈ బ్యాగును తమకు అందించినందుకు ఆటో డ్రైవర్ శేఖర్ కు మరియు యూనియన్ అధ్యక్షుడు రంగు ఆనంద్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఉచిత బస్సు ప్రయాణంతో చితికిపోయిన ఆటో డ్రైవర్ల నిజాయితీకి మారుపేరుగా నిలవడం విశేషమని పలువురు అభినందించారు

## భవిష్యత్తులో సాదంచిపోయే విజయాలకు సత్తుపల్లి గడ్డ వేదిక కావాలి ...

- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/ స్టాఫ్ తల్లాడ జనవరి 11 (అక్షరం న్యూస్)

బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు సత్తుపల్లి గడ్డ ఒక పునాది వేసిందని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని చెప్పారు.సత్తుపల్లి గడ్డ లో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన తల్లాడ మండలం నరసరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ శనక్కాయల సత్యనారాయణను మరియు వార్డు సభ్యులను ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారని పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడు ప్రజలను మోసం చేయలేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన రెడ్డి,దుగ్గిదేవర వెంకటలాల్,ముప్వ మురళి,పట్టణ యువజన నాయకులు జి.వి.ఆర్,నూతన సర్పంచులు,వార్డ్ మెంబర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల తెలుగుదేశం సన్నాహక సమావేశం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరం న్యూస్)

తెలుగుదేశం పార్టీ ఏదులాపురం మున్సి పాలిటీ శాఖ సమావేశం దివంగత నేత సానబోయిన శ్రీనివాస్ గోపి టల్ లో జరిగినది. ఈ సమావేశానికి పాలేరు నియోజక వర్గ భాద్యులు కొండబాల కరుణాకర్, లీగల్ సెల్ నాయకులు మల్లెంపాటి అప్పారావు హాజరై డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులకు దిశా నిర్దేశం చేసారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కలసి వచ్చే పార్టీలతో కలసి పోటీచేస్తామని లేదా అన్ని వార్డ్ లలో పోటీ చేస్తామని వారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అలాగే జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు చంద్ర బాబు గారు, యవనాయకులు లోకేష్ బాబు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు.మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులు గెలుస్తారని వారు దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పలసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంపటి సుధాకర్, నాయకులు నల్లమోతు సత్యనారాయణ, సానబోయిన గోపి, మల్లెంపాటి లహరిన్ , నాగండ్లప్రసాద్, గున్నాల వెంకటేశ్వర్లు, పెరుగు లింగయ్య, తేనే సహదేవు, తేనే గోవిందు, వల్లెబోయిన వెంకటరమణ, కొత్తపల్లి గోపి, తుమ్మల నగేష్, దరావత్ సైదులు, అర్వపల్లి రాజు, సిహెచ్ జయప్రకాష్, బొల్లేపల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి.



వికారాబాద్ జిల్లా/ తాండూరు / జనవరి 11 / అక్షరం న్యూస్ – : ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయమని తాండూరు ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాలాల్ మండలం కోకట్ గ్రామ మాజీ సర్పంచ్ విజయ లక్ష్మి వెంకటప్ప మరియు దాదాపు 100 మంది తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...కోకట్ గ్రామం నాకు పెద్ద మెజారిటీ ఇచ్చిందని అన్నారు. ఆరోజు కొకట్ గ్రామ ప్రజలు నాపై చూపించిన ప్రేమ నేను ఎప్పటికీ మరువలేనని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన కోకట్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని అన్నారు. గ్రామంలో నీటి సమస్య లేకుండా చూస్తానని అదేవిధంగా గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు.బ్రిడ్జి మంజూరు చేయించి, గౌరవ సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన చేయిస్తానని అన్నారు. సంగెం దేవాలయానికి రోడ్డు వేస్తున్నాం, శివరాత్రి నాటికి పూర్తవుతుందని చెప్పారు. గ్రామంలో పాత, కొత్త అని తేడా లేకుండా అందరూ కలిసి పని చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని కలిసిన వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 వైరా (అక్షరం న్యూస్)

మధిర భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసిన వైరా పట్టణ నాయకులు పల్లపు కొండలరావు ఏదునూరి శ్రీను పల్లపు రాజు ఓర్సు గోపి వల్లపు గోపి గురు మహేంద్ర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## “వెల్ది మోడల్ స్కూల్ ఆంగ్లోపాధ్యాయుడు కందగట్ల గణేష్ కు గ్లోబల్ పీస్ అవార్డు-2026 ప్రధానం”








జనగామ జిల్లా/, రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ ) జనవరి 11:

మండలంలో ని వెల్ది ఆదర్శ పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు కందగట్ల గణేష్ కి గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ, హైదరాబాదు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంయుక్తంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్లోబల్ పీస్ అవార్డు-2026 ప్రకటించారు. హనుమకొండ జిల్లాకు చెందిన గణేష్ గత మూడు దశాబ్దాలుగా బోధన వృత్తిలో కొనసాగుతున్నాడు. యోగా అకాడమీ స్థాపకులు డాక్టర్ మల్లెపూల వెంకటరమణ నిర్వహణలో హైదరాబాదు, చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాజ గానసభ, కళా లలిత కళావేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, మల్కాజ్ గిరి కోర్టు జడ్జి మధుసూదన్, ఇతర ప్రముఖుల చేతులమీదుగా గణేష్ అవార్డుని అందుకున్నారు. తన సేవలు గుర్తించి అవార్డును అందజేసిన నిర్వాహకులకు, శ్రేయోభిలాషులకి గణేష్ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేతాజీ గురుకుల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ఆర్బిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయని సరళ రెడ్డి.



వికారాబాద్ జిల్లా/ తాండూరు / జనవరి 11 / అక్షరం న్యూస్ –

:పట్టణంలోని నేతాజీ గురుకుల హైస్కూల్లో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణం లోని నేతాజీ గురుకుల్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆర్ బి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళ రెడ్డి సన్నిహిత మిత్రులు, ఆత్మీయ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు, యువతులు తమ ప్రతిభను ప్రతిబింబించే అద్భుతమైన ముగ్గు డిజైన్లతో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నారు. ఉత్తమ డిజైన్, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సరళ రెడ్డి ఆర్బిఎల్ కంపెనీ తరఫున బహుమతులు అందజేశారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆర్బిఎల్ సమస్త నిర్వాహకులకు స్కూల్ నిర్వాహకులు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బుయ్యని సరళ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఏకగ్రీవం ఎన్నిక

- అధ్యక్షుడిగా ఆర్ఎంపీ డాక్టర్ కొండ శ్రీనివాస్



కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 11 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఆర్.ఎం.పి డాక్టర్ కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాజు, కార్యదర్శిగా తుమ్మ శ్రీనివాస్, డైరెక్టర్ గా పులి సత్యనారాయణ, తుమ్మ వీరేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ× తమ మీద పెట్టిన నూతన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తామని అన్నారు. పెద్దల సలహాలు సూచనలతో సంఘాన్ని మరింత పటిష్టం చేసి ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖనిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ల పంపిణీ, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు,కార్పొరేషన్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసీడింగ్లు,సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పరిశ్రమలు, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు , దేవాదాయ ఒ అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా నాయకులు మద్దెల శ్రావణ్ కుమార్**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో సిపిఐ విలేకరుల సమావేశాన్ని మండల కార్యదర్శి ఓర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దతు శ్రవణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న జరిగే సభను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ అంటే పేదోడి జెండా అని ఈ పార్టీని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, ఈ సభలో ఐదు లక్షల మంది భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు, అలాగే 40 దేశాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు మతోన్మాద శక్తుల్ని తరిమికొట్టే విధంగా ఆ సభకు పదివేల మంది రెడ్ వాలంటీర్ల తో కవాతు ఉండబోతోంది ఇది భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో మిగిలిపోయే సభగా ఈ సభ ఉంటుంది, భారత కమ్యూనిస్టు పార్టీ అమరవీరుల సాక్షిగా వారిని స్తుతించుకుంటూ సభ కాబట్టి ఈ యొక్క సభను ప్రతి ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నరసింహారావు, స్వర్ణ రమేష్, పటాన్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు



.ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 తల్లాడ ( అక్షరం న్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కుమార్తెలు విపంచి, విరాజిలు జన్మదినం సందర్భంగా వరికొల్లు వంశీ సత్తుపల్లి ఎమ్మెల్యే సమక్షంలోజన్మదిన కేకును వారితో కట్ చేసి ,స్వీట్ ని తినిపించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ మట్టా విపంచి, విరాజిలకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.



# సిపిఐ, ప్రజా సంఘాల్లో చేరిన యువత





**కండువాలు కప్పి ఆహ్వానించిన షాబీర్ పాషా.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 11/అక్షరం న్యూస్ : కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 50వ డివిజన్కు చెందిన పలువురు యువకులు పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పెద్దఎత్తున సిపిఐ, ప్రజా సంఘాల్లో చేరారు. ఈ మేరకు ఆదివారం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాసరి సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ చేరికల్లో బి సాయి, పొన్నం అరుణ్, తాటిపాముల హరికృష్ణ, సందెల పవన్, కోరి నరేష్, మనోజ్ఎస్కే ఇర్ఫాన్ సందీప్, బబ్లూ, త్రినాధ్, యువసాయి రాజ్, కోరి శరత్ల నేతృత్వంలో సుమారు 50 మంది ఉన్నారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరి చేరుతున్నాయని, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు దుసుకుపోతున్నాయని చెప్పారు. యువత పెద్ద ఎత్తున ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని సూచించారు. రానున్న కార్పోరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయానికి పాటుపడాలని సూచించారు. ఈ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీలో యువత సభ్యులుగా ఉండటం అదృష్టమని, దేశంలో ఎన్నో పార్టీలు పుట్టి కనుమరుగైనా సిపిఐ నేటికీ ప్రజా క్షేత్రంలో మనగలుగుతుందని, రాబోయే వందేళ్లు కూడా ప్రజలతో మమేకమైన ఉంటుందన్నారు. ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని, ఐదు లక్షల మందితో జరిగే ఈ సభకు ప్రపంచ దేశాల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొండ సురేఖ అడ్లురి లక్ష్మణ కుమార్ గార్లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా హర్కర వేణుగోపాల్ రావ్ మాట్లాడారు. గతంలో పాదయాత్ర నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అప్పుడు ఈ ప్రాంతాల్లోని సమస్యలు తె లు ం న ు క ు న్నా ర ని లి లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాలరావు అన్నారు. గోదావరిఖని జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందన్నారు. ఇదే క్రమంలో ఈ ప్రాంత వాసిగా ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రుల మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లీరి లక్ష్మణ్ కుమార్ లకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారకంలో లేనప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని... ఇదే విషయాన్ని పాత్రికేయులు పదే పదే తమ పత్రికల ద్వారా గుర్తు చేశారని అన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు సహకారంతో ఈ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి వాటినిలి లిపరిష్కరించేంతవరకు పట్టు పట్టిన విక్రమార్కుడిలా ఎమ్మెల్యే పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే క్రమంలో భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.





# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఆధ్వర్యంలో రేపు ముగ్గుల పోటీ





**సాయంత్రం 3:00 గంటల నుండి ప్రకాశం స్టేడియంలో**

**విజేతలకు బహుమతులు అందించనున్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 11/అక్షరం న్యూస్ -: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ కాంగ్రెస్, రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 3:00 గంటల నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ముత్యాల ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ ల నుండి మహిళలు పాల్గొంటారని, విజేతలకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి బహుమతులు అందిస్తారని వారు తెలిపారు. 1వ బహుమతి రూ? 30,000/-, 2వ బహుమతి రూ? 25,000/-, 3వ బహుమతి రూ? 20,000/-, 4వ బహుమతి రూ? 15,000/-, 5వ బహుమతి రూ? 10,000/- కన్సోలేషన్ బహుమతులు (ఐదుగురికి) రూ? 5,000/- ఇవ్వనున్నామన్నారు. ఇవే కాక ముగ్గుల పోటీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే వారు సొంతంగా ముగ్గులు, రంగులు తెచ్చుకోవాలని, కేవలం 1 గంటలోనే ముగ్గు వేయాలని విజేతల ప్రకటన అంతిమ నిర్ణయం జడ్జి లదే నని తెలిపారు. ఇప్పటికే ఈ పోటీలకు పేర్లను నమోదు చేసుకుంటున్నారు. పోటీల ప్రారంభ సమయానికి ముందు వరకు కూడా పేర్లను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. వివరాలకు ఈ కింద ఉన్న నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, ఓబీసీ వెంకట్ యాదవ్, మహిళ నాయకురాళ్లు ఆకునూరి సుప్రియ, హైమావతి, రమాదేవి, పుష్పలత, అమడగాని రాజకుమారి, రుక్మిణి, మరియు తదితరులు పాల్గొన్నారు.





# మైనార్టీ మహిళలకు మిషన్ పంపిణీ చేసిన వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరంశెట్టి సీతారాములు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 వైరా (అక్షరం న్యూస్)

వైరా నియోజవర్గం వైరా క్యాంప్ ఆఫీస్ నందు ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం లో భాగంగా వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు షేక్ జాన్ బి కి కుట్టు మిషన్ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ద్వారా కాంగ్రెస్ నాయకులు బివీరంశెట్టి సీతారాములు ఒకటో వార్డు అధ్యక్షులు బుడిగి వెంకన్న ఉపాధ్యక్షులు దోసెట్టి నరసింహారావు అందజేశారు.



# సెప్టిక్ ట్యాంక్‌కు, చెత్తకుప్పలకు దూరంగా ఉండాలి..



హైప్ పెంచుతోన్న శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి ట్రైలర్ టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారీ నారీ నడుమ మురారి 37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తుండగా.. మేకర్స్ ఇప్పుడు ట్రైలర్‌ను కూడా షేర్ చేశారు. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చి జాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్భిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఒక హీరో రెండు ప్రేమ కథలు.. ముగింపే లేని సమస్య అంటూ రిలీజ్ చేసిన ట్రైలర్‌ను సెప్టిక్ ట్యాంక్‌కు, చెత్తకుప్పలకు దూరంగా ఉండాల ంటే శ్రీకాంత్ అయ్యంగార్ చెప్తున్న డైలాగ్స్ క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మొత్తానికి ఓ వైపు ఫన్, మరోవైపు హీరో తిప్పలు.. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ సినిమా ఉండబోతు న్నట్టు ట్రైలర్ చెబుతోంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు.

# తల్లాడ కాపు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**•ముగ్గుల పోటీలు గెలుపొందిన విజేతలకు**
**•బహుమతులు అందజేస్తున్న..**
**•తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు**

ఖమ్మం/ స్టాఫ్ తల్లాడ జనవరి 11 (అక్షరం న్యూస్)

తల్లాడ స్థానిక బాల భారతి స్కూల్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళల ముగ్గుల పోటీ కాపు సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేజర్ గ్రామపంచాయతీ తల్లాడ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ను, అదేవిధంగా . మండలాల్లో ఉన్నటువంటి వివిధ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి కాపు సర్పంచులను ఉప సర్పంచులను. ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం తల్లాడ మున్నూరు కాపు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ల చేతుల మీదుగా ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన విజేతలకు అందించడం జరిగింది. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిగా నరాల ఉషారాణికి తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వర చేతుల మీదుగా, ద్వితీయ బహుమతిని, తోట రామారావు రామచంద్రపురం సర్పంచ్ చేతులమీదుగా నరాల మౌనికకు, తృతీయ బహుమతిని మంగాపురం సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు. చేతులమీదుగా దగ్గుల మౌనికకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి కాపు సంఘానికి సంబంధించిన పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు






**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 11 (అక్షరం న్యూస్)

ములుగు జిల్లా మేడారంలో శ్రీ సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అనంతరం శ్రీ సమ్మక్క, సారలమ్మ మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా జాతర అని అన్నారు. జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసేలా శాశ్వత నిర్మాణాలతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తుందని, ఇందులో జాతర నిర్వహణకు రూ. 150 కోట్లు, శాశ్వత ఆలయ నిర్మాణ పనులకు రూ. 110 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు పనులు సుమారు 85 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను 15వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేశామని, పూర్తయిన పనులకు 24 గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో జాతర నిర్వహణకు రూ. 75 నుంచి రూ. 100 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ. 260 కోట్లు ఖర్చు చేస్తున్నదని స్పష్టం చేశారు.

జాతర పూర్తయ్యే వరకు ఆరోగ్య, విద్యుత్ శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని, జాతర నిర్వహణను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.







# అందుకే ఓడిపోయాం.. యూపీ వారియర్స్ కెప్టెన్ ఆసక్తికర వ్యాఖ్యలు

మహిళల ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా శనివారం గుజరాత్ జెయింట్స్-యూపీ వారియర్స్ జట్లు తలపడ్డాయి. ఈ ఉత్కంఠ పోరులో యూపీ వారియర్స్‌పై గుజరాత్ జట్టు 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం యూపీ కెప్టెన్ మెగ్ లానింగ్ తమ ఓటమిపై స్పందించింది. తమ జట్టు ప్రదర్శన, నేర్చుకున్న పాఠాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.'ఇది చాలా మంచి గేమ్. మేము గెలుపుతో ఈ సీజన్‌ను ప్రారంభించాలని అనుకున్నాం. కానీ దురదృష్టవశాత్తూ ఫలితం మాకు అనుకూలంగా రాలేదు. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. మా బౌలర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. పిచ్ బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంది. అందుకే బౌలర్లకు ఇది సవాలుగా మారింది. మేము అనుకున్న విధంగా బౌలింగ్‌లో ప్రదర్శన ఇవ్వలేకపోయాం. భారీగా పరుగులు ఇచ్చేశాం. అదే మా ఓటమికి కారణమైంది. అయితే మా బౌలింగ్ విభాగంలో అందరికీ ఎప్పుడైనా బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉంది. అదే మా బలం కూడా. అయితే ప్రతి మ్యాచులోనూ మెరుగుపరుచుకోవాల్సిన అంశాలు ఉంటాయి. తదుపరి మ్యాచుకు ముందు మాకు కొంచెం సమయం ఉంది. ఈ తప్పులను సరిదిద్దుకుని.. కొత్త సవాళ్లను ఆస్వాదిస్తూ ముందుకు సాగుతాం' అని యూపీ వారియర్స్ కెప్టెన్ మెగ్ లానింగ్ చెప్పుకొచ్చింది.

# అరంగేట్రంలోనే అదరహో.. ఎవరీ అనుష్క శర్మ!

మహిళల ప్రీమియర్ లీగ్.. క్రీడాకారుల్లోని ప్రతిభని వెలికితీసి.. సరికొత్త ప్లేయర్లను క్రికెట్‌కు పరిచయం చేస్తుంది. శనివారం గుజరాత్ జెయింట్స్-యూపీ వారియర్స్(ఔూ 2026) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచులో గుజరాత్ తరపున బరిలోకి దిగిన అనుష్క శర్మ.. తన అరంగేట్ర మ్యాచులోనే అదరగొట్టింది. అందరి చూపును తనవైపు తిప్పుకుంది. ఆమె ప్రదర్శన చూసిన తర్వాత అభిమానులంతా ఆమె గురించి వెతకడం మొదలుపెట్టారు. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ బ్యాటర్ అనుష్క శర్మ(ూఅబంష్ట్రస్ఖు ాష్ఘుతీఘు) తన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. కేవలం 30 బంతుల్లోనే 7 ఫోర్ల సహాయంతో 44 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించింది. 22 ఏళ్ల అనుష్క శర్మ కెప్టెన్ ఆష్లే గార్డనర్‌తో కలిసి మూడో వికెట్‌కు కేవలం 63 బంతుల్లోనే 103 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఒత్తిడిలో కూడా ఎంతో ప్రశాంతంగా ఆడుతూ, అంతర్జాతీయ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న తీరు క్రికెట్ విశ్లేషకులను ఆకట్టుకుంది.

### వేలం నాటి నుంచే..

డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం నాటి నుంచే అనుష్క శర్మ పేరు హాట్ టాపిక్‌గా మారింది. గుజరాత్ జెయింట్స్ ఆమెను రూ.45లక్షలకు కొనుగోలు చేసింది. ఈ సీజన్ వేలంలో అత్యధిక ధర పలికిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఆమె రికార్డు సృష్టించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన అనుష్క.. అక్కడ దేశవాళీ టోర్నీల్లో అద్భుతమైన ప్రదర్శనలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంది.

### కెరీర్ ఇదే..

అనుష్క కుడిచేతి వాటం బ్యాటర్ మాత్రమే కాదు, రైట్ ఆర్మ్ మీడియం పేస్ బౌలింగ్ కూడా చేయగలదు. సీనియర్ ఉమెన్స్ టీ20 ట్రోఫీలో 207 పరుగులు చేయడంతో పాటు 9 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ సత్తా చాటింది.డొమెస్టిక్ వన్డేల్లో ఆమెకు 63 అత్యుత్తమ బ్యాటింగ్ యావరేజ్ ఉంది. మధ్యప్రదేశ్ జట్టుతో పాటు ఇండియా-బి, ఇండియా-సి, సెంట్రల్ జోన్ వంటి జట్ల తరఫున ఆడిన అనుభవం ఉంది.

# గ్రామీణ ముఖచిత్రం మారబోతోంది

- ఉపాధి హామీ ఇక 125 రోజులు..
- కాంగ్రెస్ కుట్రలపై 'కాషాయ' కన్నెర్ర: అబద్ధాలను పాతరేస్తాం.. అభివృద్ధిని పరిగెత్తిస్తాం..
- రైతన్నకు భరోసా.. కూలీకి దిశానిర్దేశం...
- మోదీ సర్కార్ సంచలన చట్టం 'విబి జి రామ్ జి'
- గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట.. పంచాయతీలే ఇక సుప్రీం.. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 11 (అక్షరం న్యూస్)

దేశవ్యాప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ, గ్రామీణ పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ - రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్): విబి జి రామ్ జి అధినియమ్, 2025' చట్టం విప్లవాత్మకమైనదని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం వైరా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికసిత్ భారత్ - రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్): విబి జి రామ్ జి అధినియమ్, 2025'పై మాట్లాడారు. దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, అన్నదాతకు, కూలీకి ఇబ్బంది లేకుండా రూపొందించిన ఈ చట్టంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు . ప్రతిపక్షాల ఆరోపణలను ఎండగట్టారు. గ్రామాల్లో గందరగోళం సృష్టించి, సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఆయన దుయ్యబట్టారు .ఉపాధి దినాలు పెంపు.. ఆలస్యం అయితే పరిహారం..

గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేవలం 100 రోజుల పని దినాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం ద్వారా ఇకపై పేదలకు ఏడాదికి 125 రోజుల పాటు ఉపాధి గ్యారంటీ లభిస్తుందని కోటేశ్వరరావు స్పష్టం చేశారు . ఇది కేవలం పేరు మార్పు కాదని, గ్రామీణుల తలరాతను మార్చే చట్టమని ఆయన అభివర్ణించారు. పని అడిగిన నిర్ణీత సమయంలోగా ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భత్యం ఇవ్వడమే కాకుండా, ఒకవేళ వేతనాలు చెల్లించడంలో జాప్యం జరిగితే అదనపు పరిహారం కూడా చెల్లించేలా చట్టంలో కఠిన నిబంధనలు పొందుపరిచామని ఆయన వెల్లడించారు . పేదవాడి కష్టానికి తగిన ప్రతిఫలం సకాలంలో అందాలన్నదే మోదీ గారి సంకల్పమని ఆయన గుర్తు చేశారు.

### ఢిల్లీ పెత్తనం లేదు.. పంచాయతీలదే అధికారం..

కొత్త చట్టం వస్తే పథకాలన్నీ ఢిల్లీ నుంచే నిర్ణయిస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో ఇసుమంతైనా నిజం లేదని నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. గ్రామాల్లో ఏ పని చేయాలి, నిధులు ఎలా ఖర్చు చేయాలనేది ఇకపై గ్రామ సభలు, గ్రామ పంచాయతీలే నిర్ణయిస్తాయని ఆయన తేల్చిచెప్పారు . కేంద్రం పెత్తనం ఏమాత్రం ఉండదని, కుటుంబాల నమోదు నుంచి జాబ్ కార్డుల జారీ వరకు, పనుల ఎంపిక నుంచి అమలు వరకు సర్వాధికారాలు గ్రామ పంచాయతీలకే కట్టబెట్టామని తెలిపారు . ఈ చట్టం కింద మంజూరయ్యే పనుల్లో కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామ పంచాయతీల ద్వారానే అమలు చేస్తారని, దీనివల్ల స్థానిక అవసరాలకు తగిన మౌలిక సదుపాయాలు సమకూరుతాయని ఆయన వివరించారు .

### రైతుకు మేలు చేసేలా '60 రోజుల విరామం'..

వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే సమయంలో కూలీలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. విత్తనాలు వేసేటప్పుడు, నాట్లు, కోతల సమయంలో వ్యవసాయ కూలీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో రైతులకు అండగా ఉండేందుకు ఏడాదిలో 60 రోజుల పాటు ఈ పథకం పనులను నిలిపివేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించామని తెలిపారు . దీనివల్ల వ్యవసాయ పనులకు ఆటంకం కలగదని, అటు రైతుకు, ఇటు కూలీకి ఉభయతారకంగా ఉంటుందని ఆయన విశ్లేషించారు .

### మహిళా సాధికారత.. పారదర్శకతకు పెద్దపీట..

కేవలం మట్టి పనులకే పరిమితం కాకుండా, గ్రామీణ మహిళల నైపుణ్యాభివృద్ధికి ఈ చట్టం పెద్దపీట వేస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల కోసం షెడ్ల నిర్మాణం, సంతల ఏర్పాటు, నైపుణ్య కేంద్రాల స్థాపన వంటి పనులు చేపట్టి, మహిళలు గ్రామంలోనే గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . అలాగే అవినీతికి ఆస్కారం లేకుండా బయోమెట్రిక్ హాజరు, జిఐఎస్ ఆధారిత ధృవీకరణ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ప్రతి పనికి సోషల్ ఆడిట్ తప్పనిసరి చేశామని అన్నారు . ఈ పథకానికి వెన్నెముకగా నిలిచే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నిర్వహణ వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచామని, తద్వారా వారికి సకాలంలో గౌరవ వేతనం అందుతుందని హామీ ఇచ్చారు .

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలుమానుకోవాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామానికి వెళ్లి ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, విపక్షాల కుట్రలను తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు .

ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు , నల్గొండ జిల్లా ఇంచార్జ్ సన్నీ ఉదయ ప్రతాప్, నాయకులు ఇవి రమేష్, మందడపు సుబ్బారావు, మనుబోలు వెంకటకృష్ణ , సైదేశ్వర రావు ,మేకల నాగేందర్, ఆర్ వి ఎస్ యాదవ్, బోయల వెంకట్, చిన్ని కృష్ణ, కళ్యాణ్ ,వరదరాజు , వెంకి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్ థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ కొట్టాడా?

బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనఅబశ్రీశ్రీను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్ణ అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ సబ్జెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. మరి ఆ అంచనాలని రాజసాబ్ అందుకుందా? ఈ సంక్రాంతి తొలి విజయం నమోదైయిందా? రివ్యూలో చూద్దాం.

కథ : రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి ఆల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.

విశ్లేషణ: నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది.

సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా



చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.

ద్వితీయార్ధంలో మారుతి రాసుకున్న అసలు కాన్సెప్ట్ తెరపైకి వస్తుంది. కాకపోతే ఇది ఆడియన్స్ ని కాస్త తికమక పెడుతుంది. కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యుజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు.

ఎవరెలా చేశారు? ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ఫైట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. హాస్పిటల్ సీన్ లో తన నటన ఎమోషనల్ హత్తుకుంటుంది. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జఅబశ్రీశ్రీరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణేష్, సఅబశ్రీశ్రీప్తగిరి, ప్రభాస్ శ్రీఅబశ్రీశ్రీను, సఅబశ్రీశ్రీత్య.. అక్కడక్కడ నవ్వించారు.

టెక్నికల్ గా: తమన్ నేపథ్య సంగీతం పవర్ ఫుల్ గా వుంది. చాలా చోట్ల ఎమోషన్ ఎలివేట్ చేసింది. కాకపోతే కొన్ని చోట్ల మరీ లౌడ్ అనే ఫీలింగ్ కూడా కలిగిస్తుంది. రాజ్ మహల్ సెట్ ని గ్రాండ్ గా తీర్చిదిద్దారు. కార్తీక్ పళని కెమెరా పనితనం ఆకట్టుకుంటుంది. విజువల్ ఎఫెక్ట్స్ బావున్నాయి. పీపుల్ మీడియా ఫాక్టరీ నిర్మాణ విలువలు ఉన్నంతంగా వున్నాయి. మారుతి ఎంచుకున్న హారర్ ఫాంటసీ కాన్సెప్ట్ బావుంది. కాకపోతే ఆ కాన్సెప్ట్ ఎఫెక్టివ్ గా తీసుంటే ఎక్స్ పీరియన్స్ ఇంకా బెటర్ గా వుండేది.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంపుకు ప్రభుత్వం కృషి..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- 800 మెగా వాట్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- 5 లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అమలు
- పేదలకు అండగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు బలోపేతం చేయాలి
- రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

జ్యోతిరావు ఎన్టిపిసి జనవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలి అన్నారు.

ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,

మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో పర్యటించి నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా చేపట్టనున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రామగుండం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాంతానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయించుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.

గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకుడిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు.స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబంధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో




800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు.సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటిరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు.

గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు.రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో మరో తహసిల్దార్ నియమించే దిశగా క్యాబినెట్ లో అవసరమైన నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపారు.

రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. మొండి గోడలుగా ఉన్న 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రామగుండం నగరంలో నేడు పంపిణీ చేస్తున్నామని, మరో 300 ఇండ్లకు లబ్ధిదారులను ఫైనల్ చేస్తే వారికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించే కార్యక్రమం చేపడతామని అన్నారు.

1717 లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి పరివాహక ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఇంటి స్థలాలు క్రమబద్దికరించేందుకు గతంలో వైయస్సార్ జారీ చేసిన 76 ఉత్తర్వులను నేడు మరోసారి అమలు చేసి అర్హులైన కార్మికులకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు, యువకులు, కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.

నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంధి పలికామని అన్నారు.

ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి 479 మంది అర్హులకు నేడు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హత




ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.

మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ ద్వారా ప్రతి లభిదారుడుకు నెలకు 6 కిలోల సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం జన్ కో లేదా ఎన్.టి.పి.సి ద్వారా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వైయస్సార్ హయంలో 18 వేల ఇండ్లకు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేశామని, పెండింగ్ దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.




ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగాపరిష్కరిస్తామని అన్నారు.

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైయస్సార్ హయాం నుంచి సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి ప్రారంభమైందని అన్నారు. రాష్ట్రానికి అతి పెద్ద సంపద సింగరేణి సంస్థ , అర్హులైన సింగరేణి కార్మికులకు ఇంటి స్థలాలు అందించాలని రెవెన్యూ శాఖ మంత్రివర్యులను మంత్రి విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులకు సొంతిల్లు నిర్మిస్తామని గతంలో కేసీఆర్ మోసం చేశారని, మన ప్రజా ప్రభుత్వం చిత్ర స్థాయిలో పనిచేసే ప్రతి అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇండ్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో చిన్న చూపు ఉన్న ట్రాన్స్ జెండర్లకు పెన్షన్ మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అసెంబ్లీలో ప్రశ్నించినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు

రామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేస్తామని, అవసరమైన మరిన్ని నిధులు ముఖ్యమంత్రి ఎస్. డి ఎఫ్ నుంచి మంజూరు చేసుకునేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాల చేస్తూనే ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించిందని అన్నారు. రామగుండం నగర సర్వతో ముఖాభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు నుంచి కార్మికులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఎమ్మెల్యే కు సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

మేడిపల్లి గ్రామంలో దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

నేడు పట్టాలు పంపిణీ చేసిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు 2 నెలల లోపు గృహప్రవేశం చేసే విధంగా

అవసరమైన డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. రామగుండం నగర వ్యాప్తంగా 494 మంది నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఇళ్ల పట్టాల పంపిణీ మాత్రమే కాకుండా రామగుండం నగర అభివృద్ధి కోసం 169 కోట్ల పైగా నిధులతో చేపట్టిన త్రాగునీటి సరఫరా, సివరేజ్ ప్లాంట్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 562 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారులిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారుఅబశ్రీశ్రీ. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్దతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

గతంలో వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు.

నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదుర మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వరరావు,ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609